# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, మార్చి 19, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 4

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 29

**MONDAY, THE 19th MARCH, 2012**

**13 L.A. IX SESSION, VOL— IV No. - 4**

**29 - Phalgun, 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక ః | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు ః | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్ |

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(9వ సమావేశం : ఇరవైరెండవ రోజు)

సోమవారం, మార్చి 19, 2012

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం

   వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. నక్షత్రపు గురుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. నక్షత్రపు గురులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం-1)

4. సభా కార్యక్రమం

5. ప్రకటన

   20-3-2012 సాయంత్రపు సమావేశంలో ప్రభుత్వ బిల్లులపై చర్చ జరుపుట గురించి మరియు సవరణల స్వీకరణకు గడువు గురించి

6. సభా కార్యక్రమం (కొనసాగింపు)


------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## సోమవారం, మార్చి 19వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

MR. SPEAKER : I have received 4 adjournment motions to-day.

1. Adjournment Motion given notice of by Sri Eetala Rajender Garu and others regarding the need to fulfill the assurances given by the Government to the employees of Telangana Region is DISALLOWED.

2. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the need to bring forward a comprehensive legislation for the development and welfare of S.Cs and S.Ts is DISALLOWED.

3. Adjournment Motion given notice of by Sri E.Lakshminarayana Garu regarding the alleged delay in opening of NIMS hospital at Bibinagar is DISALLOWED.

4. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the need to fill up tanks in Nalgonda District through AMRT to solve the drinking water problem is also DISALLOWED.

All the 4 adjournment motions have been disallowed.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాదు) ః (మైకు లేకుండా) సార్, ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఒక్క నిమిషం మంత్రి గారు లేచి విద్యార్థులపై పెట్టిన కేసుల విషయంలో ఇచ్చిన హామీని, తెలంగాణా ఉద్యోగులకి ఇచ్చిన హామీని నిలబెట్టుకోమని చెప్పండి. 18 రోజులు అవుతున్నది.

మిస్టర్ స్పీకర్ః ఆ రోజు ముఖ్యమంత్రి గారే చెప్పారు కదా. On the Floor of the House Hon'ble Chief Minister has given an assurance to you. From the Government side the Hon'ble Chief Minister has made a very categorical assurance. Let us leave it at that. We have an importance question.

MR.SPEAKER: Let us go to Question No. 161(4677) Minister for Revenue.

## నక్షత్రపు గురుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### క్రొత్త జిల్లాల ఏర్పాటు

ప్రశ్న నెం.161 (4677)

సర్వశ్రీ టి.హరీష్ రావు (సిద్ధిపేట), జి.అరవింద రెడ్డి (మంచిర్యాల), డి.వినయ్ భాస్కర్ (వరంగల్ (ఈస్ట్), కె.విద్యాసాగర్ రావు (కోరట్ల), ఎన్.ఓదేలు (చెన్నూరు), పోచారం శ్రీనివాస రెడ్డి (బాన్స్‌వాడ), ఈటెల రాజేందర్, ఇ.రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), కె.ఈశ్వర్ (ధర్మపురి), కె.సమ్మయ్య (సిర్పూరు), కె.తారక రామారావు (సిరిసిల్ల)– గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడానికి ఏదేని ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నదా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఇ) ఎప్పటిలోగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడమవుతున్నది?

**రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ఎన్.రఘువీరారెడ్డి) ః**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## నక్షత్రపు గురులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం – 1)

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు "** • మంత్రులను తొలగించాలి", "26 జీఓల ఫైళ్లు సభలో పెట్టాలి" అని రాసివున్న ప్లకార్డులు చేబూని స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి "** మంత్రులను బర్తరఫ్ చేయాలి, అక్రమ జీఓలిచ్చిన ** మంత్రులను బర్తరఫ్ చేయాలి, **మంత్రులను తొలగించాలి" అని నినాదాలు చేయసాగారు)

---

• Expunged as ordered by the Chair.

(ఇంతలో టిఆర్ఎస్ సభ్యులు కూడా "తెలంగాణా ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి", "సకల జనుల సమ్మె సందర్భంగా తెలంగాణా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి", "తెలంగాణా ఉద్యమకారులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి" అని రాసి వున్న ప్లకార్డులు చేబూని స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి "విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి ", "ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి", "జై తెలంగాణా, జైజై తెలంగాణా " అని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: We cannot run the House like this. Please cooperate. దయచేసి సహకరించండి.

(టిడిపి, టిఆర్ఎస్ సభ్యుల నినాదాలు కొనసాగింపు)

సభ్యులందరూ సహకరిస్తేనే సభ జరుగుతుంది. పార్టీలకతీతంగా మీరందరూ సహకరిస్తేనే మనం సభను నడుపుకోగల్గుతాము. దయచేసి సహకరించండి. హరీష్ రావు గారూ మొదటి ప్రశ్న మీదే.

(నినాదాలు కొనసాగింపు)

The House is adjourned for 15 minutes.

(At 9.05 am the House was adjourned for 15 minutes.)

ఉ.11.10

(The House re-assembled at 11.17 A.M of the Clock of the House and the Hon’ble Deputy Speaker was in the Chair.)

## సభా కార్యక్రమం

(సభ ప్రారంభమైన వెంటనే కొందరు తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని "తెలంగాణా ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి", "సకల జనుల సమ్మె సందర్భంగా తెలంగాణా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి",

"తెలంగాణా ఉద్యమకారులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి" అని వ్రాసి వున్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ ఇ. రాజేందర్ః సార్ మేము అడిగిందేమంటే గతంలో ముఖ్యమంత్రి గారు ఏ హామీ అయితే ఇచ్చారో, అది అమలు చేయమని కోరుతున్నాము.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ)ః స్పీకర్ సార్, మాకు మైకివ్వండి.

MR. DEPUTY SPEAKER: Please go back. All the questions are postponed.

శ్రీ ఇ. రాజేందర్ః ఒక్క నిమిషం మాట్లాడేందుకు అవకాశం కల్పించండి సార్.

(Interruptions)

## ప్రకటన

## 20-3-2012 సాయంత్రపు సమావేశంలో ప్రభుత్వ బిల్లులపై చర్చ జరుపుట గురించి మరియు సవరణల స్వీకరణకు గడువు గురించి

Re: Taking up Government Bills on 20.03.2012 in the Evening Sitting and time limit for receiving amendments.

MR. DEPUTY SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the Evening Sitting on 20th March, 2012 and the amendments will be received upto 2.00 P.M today.

## సభా కార్యక్రమం (కొనసాగింపు)

శ్రీ పి. కేశవ్ః సార్, ప్రభుత్వం మాటిచ్చింది. ఈ ప్రభుత్వానికి సభను నడుపుకోవాలన్న ఆలోచన లేదు.

(Interruptions)

MR. DEPUTY SPEAKER: Please sit down. Just go back. Please go back. I will give you mike.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! آپ پندرہ منٹ بول کردو، دو گھنٹے ہاؤز adjourn کررہے ہیں۔ یہ کیا بات ہے صاحب؟ آپ لوگ بھی ہاؤز نہیں چلانا چاہ رہے ہیں اور وہ لوگ بھی ویسا ہی چاہ رہے ہیں۔ جیسے Crop Holiday ہے، ویسے ہی MLAs کو بھی holiday دے دیجئے۔ صاحب! اگر آپ کی بات چیت اور understanding ہوچکی ہے، تو جلدی سے مائک دے دیجئے، کیوں وقت خراب کررہے ہیں؟ آپ لوگ پبلک کو دیوانہ بنارہے ہیں، جو understanding ہوگئی، اس کے مطابق کام کریجئے صاحب۔

(Interruptions)

MR.DEPUTY SPEAKER: Please sit down. ఇంతసేపూ గౌరవ సభ్యులు స్పీకర్ గారితో చాంబర్లో మాట్లాడుతున్నారు....

శ్రీ పి. కేశవ్: ప్రభుత్వానికి సభ జరుపుకోవాలన్న ఆలోచన లేదు. ఒక్క అడుగు ముందుకు వేయడం లేదు. ఐదు రోజులుగా సభ స్తంభించింది. ఆరవ రోజు సభ జరుగుతుంటే కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వుంది సార్.

MR.DEPUTY SPEAKER: Let me complete. We have got so much business on the agenda. A lot many bills have to be transacted. Now, bills have to be moved.

(Interruptions Continued)

SRI D SRIDHAR BABU (Minister for Legislatory Affairs): Sir, the Hon'ble Speaker has already convened a meeting with the leaders of all the opposition parties to sort out this impasse. Sir, I think they will appreciate that. I ask them to co-operate with the Chair in running the House. Sir, we want to know under what form they would like to raise the issue. Whether they want to protest on this, or would like to have a discussion on this? Sir, once they make their stand clear, then basing on your instruction, we will accommodate it. The point here is, whether it is a two minute protest or a one hour protest? Let them clarify their stand first.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేకుండా) ఇక్కడ ఉంది ప్రభుత్వ బిల్లులు జరుపుకోవడానికి కాదు సార్, ప్రజా సమస్యలు చర్చకు రావాలి. మీరు ఎంతసేపు బిల్లులు, బిల్లులు అంటే ఎట్లా సార్..

(ఈ దశలో టీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ ఉప సభాపతిని అభ్యర్థించసాగారు)

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేకుండా) మా ఆవేదనను సభ ద్వారా ప్రజలకు చెప్పుకోనివ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అన్ని రాజకీయ పార్టీల నాయకులు గౌరవ సభాపతి గారితో వారి ఛాంబర్‌లో కూర్చొని మాట్లాడారు. ఆ మాట్లాడిన సందర్భంలో సంబంధిత అంశం గురించి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కూడా అడిగారు. అయితే ఆ ఇచ్చే సమయానికి తప్పనిసరిగా అన్ని రాజకీయ పార్టీల సభ్యులు, ఫ్లోర్ లీడర్లు ఖచ్చితంగా కట్టుబడి ఉండగలిగితే ఆ అంశం మీద మనం సభ నడుపుకోవడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేకుండా) అయిదు నిమిషాలు ఎక్కువ తక్కువ అయితే సభకు నష్టమా సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సమయాన్ని రెగ్యులేట్ చేసుకోకుండా మనం సభ నడుకోవడమనేది సాధ్యమయ్యే పని కాదు. తప్పనిసరిగా సభ్యులంతా, ముఖ్యంగా ఫ్లోర్ లీడర్లు సమయాన్ని ఏ విధంగా రెగ్యులేట్ చేసుకోవాలనే దాని మీద దృష్టి పెట్టాలి. అందురూ మాట్లాడాలనే ఆలోచన, అందరికీ అవకాశం ఇవ్వాలనే ఆలోచన తప్పనిసరిగా ఛైర్ చేస్తుంది. మీరు ఆ సమయాన్ని రెగ్యులేట్ చేసుకుంటూ మాట్లాడటానికి అంగీకరిస్తే తప్పనిసరిగా అందరికీ మాట్లాడే అవకాశం వస్తుంది.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైకు లేకుండా) తప్పకుండా సార్, సభలో సమావేశంలో మా ఆవేదనను చెప్పుకోవాలనుకుంటాం తప్ప, ఉదయం నుండి రాత్రి వరకు మాట్లాడాలనుకోము సార్. అయితే అంశం యొక్క ప్రాధాన్యతను బట్టి అయిదు నిమిషాలు ఎక్కువ తక్కువ ఉంటుంది.

శ్రీ డి.శ్రీధర్‌బాబు : అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓవైసీ గారి ఆవేదనను కూడా... we will definitely address it. సెకండ్లీ కేశవ్ గారు చెబుతున్నారు సార్. డిస్కషన్ పరంగా కూడా మా సభ్యులు ఉన్నారు, అందరూ మాట్లాడే అవకాశం ఉంటుంది. డిస్కషన్‌కి వేరే రూపంలో రమ్మనండి సార్. We will accommodate it basing on your instructions. హౌస్ రన్ కావాలి. పవర్ ఇష్యూ ఉంది, కరువు పైన, వ్యవసాయం పైన చర్చ జరగాల్సి ఉంది. వీటన్నింటి విషయంలో వారికి చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా మీరనుకున్నట్లు, సభ సజావుగా జరగాలని మీరు తీసుకున్న నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాము.

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, శాసన సభలో ప్రభుత్వానికి ఉన్న ఆలోచనలు, ప్రతిపక్షాలకు ఉన్న ప్రాధాన్యతలు వేరుగా ఉంటాయి. ప్రతిపక్షానికి ప్రజా సమస్యలు, కరువుతో అల్లాడుతున్న రైతులు కావచ్చు, త్రాగు నీటి సమస్య కావచ్చు, రాష్ట్రాన్ని కుదిపేస్తున్న మినిమమ్ సపోర్ట్ ప్రైసెస్ వంటి అంశాలు

కావచ్చు. ఇలాంటి ప్రాధాన్యత కలిగిన అంశాల మీద ఈ సభలో చర్చ జరగాలి. అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీయాలనే ఆలోచనతో ప్రతిపక్షాలు ఎప్పుడూ పని చేస్తాయి. అయితే, బాధాకరమైన విషయమేమంటే, విద్యుత్ మీద చర్చ విషయంలో మధ్యలో ఆగిపోయాము. ఎందుకంటే, దేశ వ్యాప్తంగా అవినీతికి వ్యతిరేకంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆరుగురు మంత్రులకు నోటీసులు ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరు ప్రొటెస్ట్ చెప్పాలనుకుంటున్నారా? షార్ట్ డిస్కషనా?

SRI P. KESEV: Trust me Sir, in which form.. అన్నది ఎల్ఏ మినిష్టర్ గారికి అనుమానం వస్తే, ఎన్‌లైటెన్ చేయడానికి నేను చెబుతున్నాను సార్.

ఆరుగురు మంత్రులకు నోటీసులు వచ్చాయనే అంశం మీద మేము శాసనసభలో చర్చకు పట్టుపట్టాము. గత అయిదు రోజులుగా శాసనసభ స్తంభించింది. ప్రతిపక్షం తరఫునున్న అన్ని పార్టీలు ఒకటే డిమాండ్ చేశాయి. ఏమంటే, ఆ జీఓలకు సంబంధించిన ఫైళ్లను కనీసం శాసన సభ స్పీకర్ వద్ద పెట్టండి లేదంటే సభలో చర్చించండని డిమాండ్ చేశాము. దానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. అయిదు రోజులుగా శాసన సభ జరగకపోయినా ప్రభుత్వానికి చాలా హాయిగా సంతోషంగా ఉంది. మాకు చాలా బాధగా ఆవేదనగా ఉంది.

(అంతరాయం)

ఇదే సార్ ఇలా నవ్వుతారు సార్. ప్రజా సమస్యల గురించి మాట్లాడితే చాలా తేలిగ్గా నవ్వుతారు. కాబట్టి, ఈ రోజు మేము అడిగిందేమంటే, ఈ సభను ఈ విధంగా వాయిదాలు వేసుకుంటూ పోయి, ప్రభుత్వం చిద్విలాసంగా కూర్చునే అవకాశాన్ని ఇవ్వడానికి ప్రతిపక్షంగా మేము సిద్ధంగా లేము. ఈ రోజు శాసన సభాధిపతి గారు పిలవక ముందే, మేము వెళ్లి చెప్పాము. ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ప్రధాన ప్రతిపక్ష నాయకుడి ఆఫీసులో మాట్లాడుకొని, ఈ సభను జరుపుకోవడానికి మనం ఏమి నిర్ణయం తీసుకోవాలి? సభను జరుపుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది. ప్రభుత్వం తప్పించుకొని పారిపోతోందని, ప్రధాన ప్రతిపక్షాలకు సంబంధించిన అన్ని పార్టీలు కలిసి ఏకాభిప్రాయానికి వచ్చాయి. అవసరమైతే ప్రజల కోసం ఒక మెట్టు దిగుదాం, ప్రజాక్షేత్రంలో మనం పోరాటం చేద్దాం, ఇక్కడ ప్రజా సమస్యలను చర్చకు తీసుకువద్దామనే నిర్ణయాన్ని తీసుకొని, మా వైఖరిని శాసన సభాతిపతిగారికి స్పష్టంగా చెప్పడం జరిగింది. దానిని శాసన సభ ద్వారా ఈ రోజు ప్రభుత్వానికి స్పష్టం చేయదల్చుకున్నాం. మా అధినాయకుడు గారి ఆలోచనలు గానీ, తెలుగుదేశం పార్టీ ఆలోచనలు గానీ, ప్రజా సమస్యలు గానీ..

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి ః ఏమిటి సార్ ఇది?

శ్రీ పయ్యావుల కేశవ్ ః వాళ్ల బాధ ఏమిటి సార్? క్రొత్తగా నలుగురు విప్‌లు వచ్చారు, వారిని అభినందిస్తున్నాను. అయితే విప్‌ల పాత్రను మర్చిపోయి వాళ్లే అడుగడుగునా సభకు అడ్డుతగిలే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లు సభ సజావుగా జరగడానికి సహకరించాల్సిన వాళ్లు. దయచేసి వారికి ఆ రూల్స్ పుస్తకాన్ని ఒక్కసారి పంపించండి సార్.

(అంతరాయం)

సభలో ప్రాధాన్యతను బట్టి, ప్రజా సమస్యల తీవ్రతను బట్టి అప్పుడప్పుడు మేము సభ జరుపుకోవడానికి అడ్డు తగిలినా ప్రభుత్వం ఉదారంగా ప్రవర్తించాలి గానీ ప్రభుత్వమే అడుగడుగునా అడ్డు తగిలి ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేయడమేమిటి సార్? ఈ సభను జరుపుకోకుండా వాయిదాలు వేసుకొని పారిపోదామనే ఆలోచనలో ఉంది. అలా కాకుండా, దీని మీద మా భావాన్ని వ్యక్తీకరించే అవకాశాన్ని మీరు సభలో మాకు ఇవ్వాలనే డిమాండ్ పెట్టాము. ఆ ప్రాతిపదికన మీరు అక్కడ అష్యూరెన్స్ ఇచ్చారు. దానిని ఇంప్లిమెంట్ చేయమని డిమాండ్ చేస్తున్నాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః అష్యూరెన్స్ గురించి మీరు సభాపతి గారి దగ్గర మాట్లాడిందేమంటే, మేము ప్రొటెస్ట్ చేయాలనుకొంటున్నాం, ప్రొటెస్ట్‌కి సమయం ఇవ్వండని అడిగారు. ఆ అంశాన్నే లెజిస్లేటీవ్ అఫెయిర్స్ మినిస్టర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ అంశాన్ని మీరు మైక్ తీసుకొని, ప్రొటెస్ట్ చేయడానికి మైక్ పర్మిషన్ అడుగుతున్నారా? దేనికి అడుగుతున్నారని చెప్పమనంటే, దానికి సమాధానం చెప్పకుండా మిగతావన్నీ మాట్లాడుతున్నారు. మీరు దయచేసి ఆ విషయాన్ని చెప్పండి.

శ్రీ పయ్యావుల కేశవ్ ః అధ్యక్షా, ఇక్కడ ప్రొటెస్ట్ అంటే రెండు రకాలు వస్తాయి. ఒకటి, అంశాన్ని సుధీర్ఘంగా చర్చించిన తర్వాత ఆ అంశం మీద మేము కోరిన డిమాండ్లు నెరవేరకపోతే దాని మీద నిరసన తెలిపే ప్రక్రియ వస్తుంది. ముందుగా సభలో చర్చ అనేది జరగలేదు. కాబట్టి దాని మీద నిరసన తెలిపే అవకాశం ప్రతిపక్షానికి మీరిస్తున్నారా లేదా? అనేది ముందుగా లెజిస్లేటీవ్ అఫెయిర్స్ మినిస్టర్ గారు తెలియజేయాలి. రెండవది, ఇక్కడ ప్రభుత్వ వైఖరికి మేము నిరసన తెలుపుతున్నాం. అయితే, ఖచ్చితంగా అక్కడ ఏ అంశంలో దాని తీవ్రత ఏమిటి? అనేది ప్రజలకు తెలియాలి. ఆ తీవ్రతను తెలియజెప్పే విషయంలో కూడా ప్రభుత్వం వెనుకడుగు వేస్తుంది. కాబట్టి మేము ప్రజల కోసం ఒక మెట్టు దిగడానికి సిద్ధంగా ఉన్నాము. లేక ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని మేము నిరసన తెలుపుతున్నాం. లేదు మీరు ఉదారంగా చర్చ పెట్టండి అవసరమైతే చర్చ మీద కూడా మేము డిమాండ్స్ పెడతాం. లెజిస్లేటీవ్ అఫెయిర్స్ మినిస్టర్ గారికి ఒక చిన్న రిక్వెస్ట్. ప్రతి పక్షాలు ఒక నిమిషంలో నిరసన

తెల్పాలి, రెండు నిమిషాల్లో నిరసన తెల్పాలనేది మీరు చెబితే బాగుంటుంది గానీ, వారు అక్కడ కూర్చొని సభను, సభాధిపతిని డిక్‌టేట్ చేసే విధంగా మాట్లాడటం సరైన విధానం కాదు.

ఉ.11.30

మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌: సభా సమయాన్ని మనం తప్పనిసరిగా అర్థవంతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరమున్నది. దానితో పాటు విద్యుత్ సమస్యకు సంబంధించిన చర్చ కూడా అతి ముఖ్యమైనది. దీనికి సంబంధించి మనం గౌరవ సభాపతి గారి దగ్గర మాట్లాడుకున్న దాని ప్రకారం అన్ని రాజకీయ పార్టీలకు కలిపి గంట సమయాన్ని నిరసన తెలియజేయడానికి అవకాశమివ్వమని అడగడం, సభాపతి గారు అందుకు ఒప్పుకోవడం జరిగింది. ఇక్కడున్న రాజకీయ పార్టీల సంఖ్యను బట్టి గంట సమయాన్నే అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించుకోవలసి ఉంటుంది. ఈ సమయాన్ని కూడా నేను ముందుగా చెప్పదల్చుకున్నాను. మనం సమయాన్ని రెగ్యులేట్ చేసుకోలేకపోతే మిగతా అంశాల గురించి కూడా చర్చించుకోవడానికి అవకాశముండదు కాబట్టి తప్పనిసరిగా సమయాన్ని నేను చెప్పదల్చుకున్నాను. ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీకి 15 నిమిషాలు, ఎం.ఐ.ఎం.కి 5 నిమిషాలు, టి.ఆర్.ఎస్.కి 5 నిమిషాలు, లోక్‌సత్తా పార్టీకి 5 నిమిషాలు, సి.పి.ఐ.కి 5 నిమిషాలు, సి.పి.ఎం.కి 5 నిమిషాలు, కాంగ్రెస్ పార్టీకి 20 నిమిషాలు కేటాయించడం జరిగింది.

శ్రీ డి.శ్రీధర్ బాబు: అధ్యక్షా, ఇందాక కేశవ్ గారు మాట్లాడుతూ ప్రొటెస్ట్ చేస్తామని చాలా క్లారిటీగా చెప్పారు. Let us not convert it into a discussion. Therefore, I am requesting the Hon'ble Dy. Speaker not to indicate the time.

(కొందరు టి.ఆర్.ఎస్ సభ్యులు వారి స్థానాల వద్ద నిలబడి మైకు ఇవ్వాలని కోరసాగారు)

MR.DY.SPEAKER: Please sit down. Don't worry, I will give you mike.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, మా వైఖరికి నిరసనగా వారు ప్రొటెస్ట్ చేస్తామని అన్నారు. ప్రజా సమస్యల గురించి పట్టించుకుంటున్నామని చెప్పుకునే వారు గడచిన అయిదు రోజుల నుంచి ప్రజా సమస్యల మీద చర్చ జరగనివ్వకపోవడాన్ని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. అసలు ప్రొటెస్ట్‌కు టైం అవసరం లేదనుకుంటాను. దేని విషయంలో ప్రొటెస్ట్ చేస్తున్నారు? అసలు వారి ప్రొటెస్ట్‌కు సంబంధించి టైం అవసరం లేదనుకుంటాను. ప్రొటెస్ట్ విషయంలో వారు ఏ విషయం మాట్లాడదల్చుకున్నారో మాట్లాడనివ్వండి గానీ టైం ఎందుకు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌: టైం ఎందుకంటే................

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, ప్రొటెస్ట్ 15 నిమిషాలంటే దాని గురించి అరగంట డిస్కషన్ జరుగుతుంది.

(ఈ దశలో కొందరు టి.ఆర్.ఎస్ సభ్యులు "సకల జనుల సమ్మె విరమణ సమయంలో ఉద్యోగ సంఘానికిచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని, లక్షల మంది ఉద్యోగులకు సంబంధించిన సమస్య కాబట్టి మాకు మాట్లాడే అవకాశమివ్వాలని కోరుతూ పోడియం దగ్గరికి వెళ్లారు)

MR.DY.SPEAKER: Please go back to your seats. I will give you mike, don't worry. దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లండి. Please go back to your seats. Yes, Rajender Garu.

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, ఈ సభలో మొట్టమొదటిసారిగా నాకు మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీకు అనేకసార్లు అవకాశమిచ్చాం. మీరు చాలా అన్యాయంగా మాట్లాడుతున్నారు.

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు సకల జనుల సమ్మె సందర్భంగా ఈ సభలో ఒక హామీనిచ్చారు. సకల జనుల సమ్మె సందర్భంగా ఉద్యోగసంఘాలతో గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రివర్గ ఉపసంఘం ఒక ఒప్పందం చేసుకుని ఇన్ని రోజులు గడిచినప్పటికి కూడా ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. స్పష్టంగా ముఖ్యమంత్రి గారు ఉద్యోగ సంఘాలతో కుదుర్చుకున్న ఒప్పందాలను తక్షణమే అమలు చేస్తామనే హామీ ఇప్పుడివ్వాలి.

రెండవది ఈ సభ సాక్షిగా గౌరవ హోం శాఖ మంత్రి గారు ఉద్యమకారులపై, విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని చెప్పారు. అవన్నీ అక్రమంగా పెట్టిన కేసులు, తప్పుడు కేసులు, భయాందోళనలకు గురిచేసే కేసులని మేం స్పష్టంగా చెప్పినప్పుడు వారు ఎత్తివేస్తామని మాట ఇచ్చారు. కానీ ఇపుడు వాటిల్లో న్యాయపరమైన చిక్కులున్నాయని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఆ ఒప్పందం అమలు కావడం లేదు. అనేక రకాలైన ఉద్యోగ నియామకాలకు ప్రకటనలు వచ్చాయి కాబట్టి విద్యార్థులు పోటీ పరీక్షలపై కాన్‌సంట్రేషన్ చెయ్యకుండా కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితులు ఏర్పడ్డాయి.

కేవలం తెలంగాణ రాష్ట్ర సమితి వల్లనే సభా సమయం వృథా అవుతున్నదని చెప్పిన సందర్భాలు అనేకమున్నాయి. మేం పద్దెనిమిది రోజులు సభలో లేకపోయినా ఏ ఒక్క సమస్య కూడా ఇక్కడ చర్చించి పరిష్కరించబడలేదు. శాసనసభ అంటే ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మారాలని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుంచి మేం భావిస్తున్నాం. అనేక వర్గాలకు చెందిన ప్రజానీకమంతా బడ్జెట్ సమావేశాల సందర్భంగా వారి సమస్యలు పరిష్కారానికొస్తాయని ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న కరెంట్ సమస్య కావచ్చు, తాగునీటి సమస్య కావచ్చు, సాగునీటి సమస్య కావచ్చు, 104, 108 ఉద్యోగుల సమస్యలు కావచ్చు, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు కావచ్చు, ఐకెపి ఉద్యోగుల సమస్యలు కావచ్చు, వీరందరి సమస్యలు ఇక్కడ పరిష్కరించబడాలని మేం కోరుకుంటున్నాం. అందువల్ల సభా సమయం వృథా కాకుండా చూడాలన్నదే మా భావన కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు వీటిని అంగీకరించాలని కోరుతున్నాం.

చివరగా యాకూబ్ రెడ్డి మీద డిఎస్‌పి మానవత్వం లేకుండా ప్రవర్తించిన తీరు మీద నేను ముఖ్యమంత్రి గారికి స్వయంగా లెటర్ ఇవ్వడం జరిగింది. నేను ముఖ్యమంత్రి గారికి లెటర్ ఇచ్చేటప్పుడు కోరిందేమిటంటే లేఖలో తెలిపిన అంశాలపై నిజంగా సంతృప్తి చెందితే యాకూబ్ రెడ్డి గారితో మాట్లాడి న్యాయం చేయాలని కోరినప్పటికీ ఆ ఇష్యూ మీద కూడా ఇంతవరకు ఎటువంటి యాక్షన్ లేదు. దయచేసి ముఖ్యమంత్రి గారు మా సమస్యల మీద స్పష్టమైన హామీనిస్తేనే మేం కూర్చుంటాం. అంతే కాకుండా ఈ సమస్య మీద సభలో చర్చించాలని మీ ద్వారా కోరుకుంటున్నాం.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి)ః అధ్యక్షా, రాజేందర్ గారు మాట్లాడుతూ, సకల జనుల సమ్మె విషయంలో ప్రభుత్వం, ఉద్యోగులు ఒక అగ్రిమెంట్ చేసుకున్నప్పటికీ కోర్టు పర్మిషన్ కూడా అవసరముండడంతో కోర్టు నుంచి పర్మిషన్ తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం, ఉద్యోగులతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం విషయంలో ఫైల్ ఫైనాన్స్ డిపార్టుమెంట్ ద్వారా మూవ్ అవుతున్నది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి రాగానే నాలుగైదు రోజులలో సార్టవుట్ అవుతుంది.

విద్యార్థులపైన పెట్టిన కేసులకు సంబంధించి వివిధ చట్టపరమైన చిక్కులొస్తున్నాయి. ఇప్పటివరకు ఎత్తివేసిన కేసులు తప్పుడు కేసులని, లేదంటే దొంగ కేసులని ఎత్తివేయలేదు. కేవలం విద్యార్థుల భవిష్యత్తు పాడవుతుందనే ఉద్దేశంతో వారి భవిష్యత్తుకు బంగారు బాట వెయ్యాలనే చిత్త శుద్ధితో వారిపైన ఉన్న కేసులను ఎత్తివేయమని చెప్పడం జరిగింది. వాటిలో చాలా చోట్ల ఇండివిడ్యువల్ కేసులను పంపించినప్పుడు అక్కడున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఆబ్జెక్షన్ తెలిపి విత్‌డ్రాయల్ పిటిషన్ ఫైల్ చెయ్యలేదు.

ఉ.11.40

ఆ కేసులను ఎత్తివేసేందుకు గాను రెండవసారి కూడా మళ్లీ డైరెక్షన్ ఇవ్వడం జరుగుతోంది. చట్టపరమైన అన్ని చర్యలను పరిగణనలోకి తీసుకుని విద్యార్థులపై ఉన్న కేసులన్నింటినీ కూడా ఎత్తివేయమని అన్ని రకాల డైరెక్షన్స్ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అవసరమైతే ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్‌ను in detail గా సభకు ఇవ్వడం కూడా జరుగుతుంది. విద్యార్థులపై వేసిన కేసుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది కాబట్టే, కొంచెం నిదానమైనా కూడా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతి కేసులో ఇండివిడ్యువల్‌గా కోర్టులో అఫిడవిట్ ఫైల్ చేసి, కేసును విత్‌డ్రా చేయాల్సి వస్తుంది.

శ్రీ కె.తారక రామారావు: సార్, రాజీవ్ గాంధి గారి మర్డర్ తరువాత సింగిల్ జడ్జి...............

SRI N.KIRAN KUMAR REDDY: Law has changed a lot. I think you are in U.S. then. The law has changed after that.

శ్రీ కె.తారక రామారావు: మీరు తల్చుకుంటే అవుతుంది సార్.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: చూడండి ఇప్పుడు మీరు చెప్పే సలహా నేను తీసుకున్నానంటే, that means నేను చేయకూడదని అర్థం. ఒక విద్యార్థికి చెడ్డ చేయాలని, మీరు ఇచ్చే సలహాను బట్టి నేను పాటించాలనుకుంటే, అట్లే జరుగుతుంది.

శ్రీ కె. తారక రామారావు: సార్, ఒకటిన్నర సంవత్సరం నుంచి ఇష్యూ పెండింగ్‌లో ఉంది. మీరు తొందరగా పరిష్కరించండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: No, No, లీగల్‌గా కొన్ని సమస్యలున్నాయి.గత ఇరవై సంవత్సరాల నుంచి చట్టంలో చాలా మార్పులు వచ్చాయి. కేసుల విధానంలో మార్పు వచ్చింది. ఒక stroke తో ప్రతి ఒక కేసును క్లోజ్ చేయడానికి ఆస్కారం లేదు. అట్లా చేసినట్లైతే, ఏ ఒక కేసు కూడా విత్‌డ్రా కాదు. క్లియర్‌గా several judgments are there. Each case, individualగా మనం మైండ్ అప్లై చేసి, ప్రభుత్వం గానీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గానీ, ఇద్దరు కూడా కోర్టులో కేసు వేసి పరిష్కరించడం జరుగుతోంది. Process is on. మీరు ఒక సమయాన్ని అనుకుని, ప్రభుత్వానికి తెల్పితే, హోం మంత్రి గారిని అవసరమైనప్పుడు ప్రభుత్వ పక్షాన ఒక స్టేట్‌మెంట్‌ను కూడా ఇవ్వమని చెప్పడం జరుగుతుంది.

శ్రీ కె.తారక రామారావు: టైమ్ ఫ్రేమ్ చెప్పండి సార్.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: ఇప్పుడు కోర్టులో time frames ఉండవండి. కోర్టులో time frame అంటూ ఏమి ఉండదు. ప్రభుత్వం వైపు నుంచి మేం చేయాల్సిన పని అంతా కూడా చిత్తశుద్ధితో చేస్తున్నాం. అందులో ఎటువంటి సందేహం లేదు. విద్యార్థులపై ఉన్న కేసులను ఎత్తివేయాలనే ఏకైక లక్ష్యంతో మనం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తూ, ముందుకుపోతున్నాం. ఎక్కడెక్కడ ఇబ్బంది వస్తుందో, అక్కడక్కడ ప్రభుత్వం ఏం చేయాలనే ఆలోచన చేయడం జరుగుతోంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ఇక్కడ రెండు విషయాల గురించి ప్రస్తావించుకోవాలి. అందులో ఒకటి సకల జనుల సమ్మె గురించి చెప్పుకోవాలి. ఒక వారం గడువు లోపల, మొత్తం డీటైల్స్ అన్నీ తెప్పించి, ఫైనాన్స్ డిపార్టుమెంట్ ద్వారా ప్రాసెస్ అవుతోందని, కాగానే నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ విషయమే 15 రోజులకు మునుపు ఇదే హౌస్‌లో చర్చకు వచ్చింది. మేం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి ఇష్యూ రైజ్ చేశాం. హౌస్ కూడా అదే విషయమై ఒక రోజంతా అడ్జర్న్ అయింది. ఆ రోజున కూడా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, మళ్లీ మేం కోర్టుకు పోతాం, కోర్టుకు నివేదించాలి, కోర్టు నుంచి పర్మీషన్ వస్తే, చేస్తామనే విధంగా ఏ.జి.ని అడిగారు, అడ్వయిజ్ కూడా వారి నుంచి 15 రోజుల క్రితమే వచ్చిందనే విధంగా దినపత్రికల్లో సమాచారం వచ్చింది. నేను అడిగేదేమిటంటే, ఒక టైమ్ బౌండ్ ప్రొగ్రామ్ పెట్టుకుంటే బాగుంటుంది. అన్ని ప్రభుత్వ శాఖలు ముఖ్యమంత్రి గారి క్రింద ఉన్నాయి. అధికారులనందరినీ పిలిపించవచ్చు. ఏ అగ్రిమెంట్స్ అయితే మీరు ఎంటర్ అయ్యారో, ఆ అగ్రిమెంట్ ప్రకారం ఒక టైమ్ బౌండ్ ప్రొగ్రామ్ పెట్టుకుని, ఇన్ని రోజుల్లో మేం కంప్లీట్ చేస్తామనే విధంగా చెప్పినట్లైతే, ఉద్యోగస్తుల్లో కూడా unrest ఉండదు. చెప్పిన హామీని నిలబెట్టుకున్నట్లవుతుంది. దయచేసి ఒక టైమ్ బౌండ్ ప్రొగ్రామ్ పెట్టుకుని, ఆ ప్రాసెస్ కంప్లీట్ చేయాల్సిందిగా ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాను.

రెండవ విషయం, స్టూడెంట్స్ మీద వివిధ రకాల కేసులను నమోదు చేశారు. ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించాలని, టైమ్ పడుతుందనే రీతిలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. మా ఆందోళన గానీ, విద్యార్థుల బాధ గానీ, పిల్లలందరికీ కూడా ఎగ్జామ్స్ నడుస్తున్నాయి, మనోవేదనలో ఉన్నారు. అదే విధంగా ఇటీవలి కాలంలో ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు కల్పిస్తున్నట్టుగా వివిధ రకాల ప్రభుత్వ ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్స్ వెలువడుతున్నాయి. ప్రాసెస్ మొదలైంది. నిరుద్యోగులు, విద్యార్థులపై కేసులు ఉంటే, ఉద్యోగానికి అర్హత ఉండదు. ఇలాంటి వారికి ఎవరికీ ఎలిజిబిలిటి వచ్చే పరిస్థితి లేదు. కాబట్టి, నేను ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని అడిగేదేమిటంటే, విద్యార్థులపై ఉన్న కేసులను విత్‌డ్రా అయినా చేయండి, లేదా వాళ్లు ఎగ్జామ్స్ వ్రాయడానికి పర్మిషన్ ఇచ్చి, ఎలిజిబిలిటి

ఇవ్వండి. వాళ్లకు కొంచెం ఉపశమనం కల్గుతుంది. వాళ్లను on par with others consider చేస్తామని చెప్పండి. దానికి కూడా ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకోండి. ఏఏ కేసులు, ఏఏ క్యాటగిరిలో ఉన్నాయనే వివరాలపై మీరు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వండి. వాటిని ఏ విధంగా పరిష్కరిస్తామనే విషయమై కూడా మీరు ఒక నిర్దిష్టమైన క్లారిటీ ఇవ్వండి. స్టూడెంట్స్‌కు వత్తిడి ఉండదు. ఒక నమ్మకం కల్గుతుంది. చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎవరైనా చదువు కంప్లీట్ చేసి, ఉద్యోగాలకు వెళ్లాలంటే, అవకాశం ఉంటుంది. ఆ విధంగా చెప్పినట్లైతే, విద్యార్థులకు కొంత వరకు confidence వస్తుంది, నమ్మకం కూడా కల్గుతుంది.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: కోర్టు నుంచి మనకు పర్మీషన్ వచ్చింది 15th March, అంటే మొన్న మూడు, నాలుగు రోజుల క్రితమే పర్మీషన్ వచ్చింది. దాన్ని బట్టి, agreement between group of Ministers and the employees అనేది ప్రాసెస్ అవుతోంది. అది sort out అయింది. Most of the cases, already withdraw చేయడం జరిగింది. Most of cases, intensity of violence గానీ, సెక్షన్స్ తక్కువ ఉన్నటువంటి కేసులనన్నింటినీ కూడా విత్‌డ్రా చేయడం జరిగింది. పూర్తి వివరాలు కావాలంటే కూడా, I will ask the Home Minister to make a statement on this issue. How many students are still there, how many directions have been issued, how many G.Os. have been issued and how many are yet to come, Sir, on all these points, the Home Minster will make a statement.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా............

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రాజేందర్ గారు, ముఖ్యమంత్రి గారు క్లియర్‌గా చెప్పారు కదా! What you have asked, already the Hon'ble Chief Minister answered you. ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. మీరు ఇంకా ఏం చెప్పదలచుకున్నారో చెప్పండి.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, ఒక రిక్వెస్ట్. హోం మంత్రి గారు ఇచ్చే స్టేట్‌మెంట్ గురించి, అప్పటి వరకు తాత్కాలిక ఉపశమనం కల్గించండి. ఏమింటంటే, ఇప్పటికీ కూడా కేసుల విషయంలో విద్యార్థులను నిత్యం పోలీస్ స్టేషన్స్‌కు పిలిపించుకుని మాట్లాడేటటువంటి సంప్రదాయం ఉంది. దాన్ని ఆపివేయమని చెప్పమనండి సార్. అది మొదటి అంశం. రెండవదేమిటంటే, ఎగ్జామ్స్ అయ్యేంతవరకు విద్యార్థులు పోలీస్ స్టేషన్స్‌కు హాజరు కానవసరం లేదనే విషయాన్ని చెప్పండి సార్. మూడవ అంశమేమిటంటే, కేసముద్రం లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల మీద రౌడీ షీట్స్ ఓపెన్ చేశారు. ఓపెన్ చేసి, ప్రతి నిత్యం వాళ్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. ఎలాగు ముఖ్యమంత్రి గారు విద్యార్థుల విషయంలో ఇంత ముందుకు వచ్చారు కాబట్టి, నేను వారిని కోరేదేమిటంటే, రేపో, ఎల్లుండో, ఫలానా రోజున అన్ని విషయాలపై ఒక స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పండి. యాకూబ్ రెడ్డి గారి విషయంలో తమరిని స్పెసిఫిక్‌గా అడిగాను. రెండు సార్లు తమరిని ఆ విషయమై కలవడం జరిగింది. యాకూబ్ రెడ్డి

విషయంలో ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది? ఎవరికి punishment ఇచ్చారనే విషయాన్ని కూడా చెప్పమని మేం కోరుతున్నాం.

శ్రీ డి.శ్రీధర్ బాబు: అధ్యక్షా...........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ డి.శ్రీధర్ బాబు: సార్, మీరు సమయం ఇవ్వండి. మీరు సమయం ఇస్తే, వారు అడిగినటువంటి అన్ని విషయాలపై ప్రభుత్వం తరఫున హోం మంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): We should also be given a chance Sir.

MR.DEPUTY SPEAKER: You have also to speak on the same subject.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): معزز ڈپٹی اسپیکر صاحب! یہاں پر جتنی سیاسی جماعتیں ہیں، سب اپنے اپنے لوگوں کے تعلق سے، اپنے علاقہ واریت کے تعلق سے اور اپنے کیسوں کے بارے میں بول رہی ہیں، ہمارے مسلمان بچوں کے اوپر فرقہ وارانہ فسادات کے وقت جو مقدمات بک کئے گئے، اس تعلق سے کوئی کچھ نہیں بول رہا ہے۔ اسی ہاؤز میں معزز چیف منسٹر صاحب نے یہ assurance دیا تھا کہ first time offenders کے جتنے بھی روڈی شیٹس اور ہسٹری شیٹس کھولے گئے ہیں، وہ سب واپس لئے جائیں گے۔ صاحب! اس کو ایک سال ہوگیا۔ آپ وہ کام کب کریں گے؟ کسی شاعر نے بڑا خوب کہا ہے:۔

کون جیتا ہے تیرے زلف کے سر ہونے تک

آہ کو چاہئے ایک عمر اثر ہونے تک

آخر آپ یہ کام کب کریں گے صاحب؟ یہ بات بول کر ایک سال ہوگیا، لیکن آج تک عمل آوری کچھ نہیں ہوئی۔ وہاں سے بولے تو بھی تلنگانہ کا بولے، تلنگانہ والے بھی تلنگانہ کے بارے میں بولے، آندھرا والے آندھرا کا بول رہے ہیں، ہمارے بارے میں کوئی نہیں بول رہا ہے صاحب! کیا کسی کو مسلمانوں کے ووٹ نہیں چاہئے؟ ہمارے کیسوں کے بارے میں ہم اتنا بول رہے ہیں صاحب، ہم نے اسمبلی میں بولا، ہاؤز میں بولا، تو ہوم منسٹر صاحبہ نے میٹنگ بلا کر کہا کہ ہم دس دن میں مسئلہ کو حل کریں گے، لیکن اب تک کچھ بھی نہیں کیا گیا۔ پرانے شہر میں ہر ہر بچہ پر ہسٹری شیٹ اور روڈی شیٹ کھول دی گئی، ہر festival میں اس کو پی ایس میں بلاتے ہیں، اس میں کئی طلباء ہیں، کم سے کم جو first time offenders ہیں، آپ ان کے ہسٹری اور روڈی شیٹس ختم کیجئے۔ صاحب! ہسٹری شیٹ اور روڈی شیٹ کب کھولی جاتی ہے؟ اس وقت کھولی جاتی ہے جب کیس بک ہونے کے بعد اس کو قصوروار ٹھہرایا جاتا ہے اور اس کو سزا ہوتی ہے۔ یہاں پر تو ابھی کیس کا trial بھی نہیں شروع ہوا، کیس ختم بھی نہیں ہوا، اور آپ نے پرانے شہر میں ہسٹری شیٹس اور روڈی شیٹس کھول دیں۔ وہاں پر فرقہ وارانہ فسادات میں نہ صرف مسلمانوں پر بلکہ میں کہوں گا کہ ہندؤوں پر بھی، ہر ایک کے اوپر کیسس بک کئے گئے۔ میں چاہتا ہوں کہ معزز چیف منسٹر صاحب اس تعلق سے بھی جواب دیں اور تیقن دیں کہ جتنی ہسٹری اور روڈی شیٹس آپ نے بند کرنے کا وعدہ کیا ہے، اس کو کب بند کریں گے؟ ایک سال ہو چکا ہے، آپ اس کو بند بھی کریں گے یا نہیں؟ اگر نہیں کرنے والے ہیں تو بول دیجئے کہ آپ نہیں کریں گے۔ آپ ہمارے کیسوں کو کب withdraw کریں گے؟ یہ بھی ضروری ہے صاحب! آپ صرف تلنگانہ کے بارے میں بولیں گے، صرف آندھرا کے بارے میں بولیں گے، تو کیا مسلمانوں کے بارے میں کچھ نہیں بولیں گے؟ یہ بھی ضروری ہے، میں امید کرتا ہوں کہ آپ اس تعلق سے بھی جواب دیں گے صاحب۔

ఉ.11.50

శ్రీమతి పి. సబిత (హోమ్ శాఖా మంత్రి) : అధ్యక్షా, తెలంగాణా ఉద్యమకారులపైన ఉన్న కేసుల గురించి గౌరవ ముఖ్య మంత్రి గారు చెప్పిన ప్రకారంగా తమరు ఎప్పుడు సమయం ఇస్తే, అప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. అక్బర్ గారు అడిగిన తరువాత స్పీకర్ గారి డైరెక్షన్ ప్రకారంగా అప్పుడు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో చర్చించడం జరిగింది. రెండవ సమావేశం ఏర్పాటు చేసి ఇంకా ఎంత మంది ఉన్నారో చర్చించి నిర్ణయించుకోవాలనే ఆలోచన ఉంది.

అప్పటి సమావేశంలో ఆ శాసన సభ్యులు హాజరయ్యారు. రెండు రోజుల్లో మరొక సమావేశాన్ని ఏర్పాటు చేసి దాని మీద క్లారిటి ఇవ్వడం జరుగుతుంది.

( అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ముఖ్యమంత్రి గారు క్లారిటి ఇచ్చారు. హోమ్ మినిస్టర్ గారు కూడా క్లారిటి ఇచ్చారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః అధ్యక్షా, తెలంగాణా ఉద్యమానికి సంబంధించి విద్యార్థుల మీద పెట్టిన కేసుల విషయంలో రోశయ్య గారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పటి నుండే చర్చ జరుగుతోంది. వాయిదా వేస్తూ వస్తున్నారు. రోశయ్య గారు చాలా సార్లు చెప్పారు. ఇప్పుడు హోమ్ మినిస్టర్ చెప్పారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. వంగవీటి మోహన్ రంగా ఇన్సిడెంట్ జరిగినప్పుడు ఒకే ఒక ఉత్తర్వుతో అన్ని కేసులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రద్దు చేసింది. అది ఉద్యమం కాదు. ఇప్పటిది ఉద్యమం. తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, ఇంతకుముందు చెప్పినట్లుగా, ఒక లక్ష ఉద్యోగాలకు సంబంధించి చాలా సంవత్సరాల తరువాత విద్యార్థులకు, యువకులకు అప్లై చేసుకొనే అవకాశం కలిగింది. ఈ కేసుల కారణంగా అప్లై చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ప్రభుత్వం ఆలోచించాలి. ఈ హైదరాబాద్ నగరంలో అమాయకులైన యువకుల మీద అక్రమ కేసులు ఏవైతే పెట్టారో వాటిని ఎత్తివేయాలి. ఇంతకుముందు మంత్రి గారు చెప్పినట్లుగా సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని వర్గాలకు సంబంధించిన వారున్నారు కాబట్టి హిందువులు, ముస్లింలు అందరి మీద అన్యాయంగా ఉన్న అన్ని కేసులను ప్రభుత్వం రద్దు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ ః అధ్యక్షా, భారత దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ఒక చారిత్రాత్మకమైనది. 42 రోజుల సమ్మెకు పూర్వమే విద్యార్థుల మీద కేసులు భారీ ఎత్తున పెట్టడం జరిగింది. 42 రోజుల సమ్మె సమయంలో కూడా కేసులు పెట్టారు. కేసులు ఎత్తివేస్తామని ఇదివరకే చెప్పారు. ఇప్పుడు కొత్తగా చెప్పింది కాదు. ముఖ్యమంత్రి గారు 15వ తేదీ నాడు చెప్పారు. అతి త్వరలో కేసులను ఎత్తివేసే ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. వారి బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి బంగారు బాటకి మార్గం చూపిస్తామని చెప్పారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడుతామని చెప్పినందుకు అభినందిస్తున్నాను. ఆచరణలో, వారిని విడుదల చేయడంలో తీవ్రమైన జాప్యం జరిగింది. దాని వల్ల కూడా వారు పరీక్షలు వ్రాయలేని వాతావరణం ఏర్పడింది. ఇప్పటికయినా, కాలపరిమితి పెట్టి అతి త్వరలో చేసే విధంగా అధికారం ఉంది కాబట్టి తప్పకుండా చేయాలని కోరుతున్నాను.

ముస్లిం మైనారిటిలకు సంబంధించి యువకులు, విద్యార్థులు దీనిలో ఉన్నారు. కేసులలో రెండు రకాలున్నాయి. మతోన్మాద విషయం ఉంది. సకల జనుల సమ్మె విషయం ఉంది. ఎవరయితే అమాయకులు ఉన్నారో, వారిపై కేసులు ఉన్నాయో, వాటిని త్వరలో ఎత్తివేయాలి. ఆలస్యం చేయడం సముచితం కాదు. ఈ సమస్యను త్వరలో పరిష్కరించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, వారి మీద కేసులు ఎత్తివేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రశాంతంగా ఎవరి పనులు వారు చేసుకుంటున్నారు. వారి చదువులు పూర్తయిన తరువాత ఉద్యోగాలకు వెళ్లవలసిన అవసరం ఉంటుంది. ఇంతకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వారి మీద పెట్టిన కేసులు అన్నీ ఒక ఉత్తర్వును విడుదల చేసి వాటిని ఎత్తివేస్తే వారి లైఫ్‌ని దెబ్బతీయకుండా ఉంటుంది. ఎవరి పని వారు చేసుకొనే అవకాశం ఉంటుంది. గతంలో ఇటువంటి ఉద్యమం కాకుండా వేరే సందర్భంలో వచ్చిన కేసులను ఒక రెండు ఉత్తర్వులను విడుదల చేసి మొత్తం ఎత్తి వేశారు. అదే పద్ధతిలో ఈ కేసులను ఎత్తి వేయడానికి వెంటనే నిర్ణయం తీసుకోవాలనీ, ఏ మాత్రమూ జాప్యం చేయవద్దని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, ఇందాక మల్లేష్ గారు మాట్లాడారు. సకల జనుల సమ్మె విషయంలో 15వ తేదీ నాడు డైరెక్షన్ వచ్చింది. ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఉద్యోగస్తులకు సంబంధించి ప్రస్తావన తెచ్చారు. తమరు సమయం ఇచ్చినప్పుడు హోమ్ శాఖామాత్యులు సభ ముందు స్టేట్‌మెంట్ పెడతామని చెప్పారు. ఈ రెండు విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో, విద్యార్థుల విషయంలో తప్పకుండా సానుకూలంగానే వారి బంగారు భవిష్యత్తుకు ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నం చేస్తామని ముఖ్య మంత్రి గారుచెప్పారు. స్పష్టతతో కూడిన అంశం కాబట్టి మనం వేరే అంశానికి వెళదాము.

( అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సమయం డిసైడ్ చేయడం జరుగుతుంది. నన్ను మాట్లాడనివ్వండి. నేను చెబుతాను. గౌరవ సభాపతితో మాట్లాడి సమయాన్ని ఫిక్స్ చేస్తాను. హోమ్ మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ముఖ్యంగా హోమ్ మినిస్టర్, లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ క్లారిటి ఇచ్చారు. దయచేసి అందరూ కూర్చోండి. గౌరవ సభాపతితో చర్చించి చేస్తాము. అతి త్వరలో పెట్టిస్తాము. అందరూ తమ తమ స్థానాలలో కూర్చోండి.

శ్రీ కె. టి. రామారావు : ఈ సెషన్‌లో పెడతారా, లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః సమయం డిసైడ్ చేయమన్నారు, ముఖ్య మంత్రి చాలా స్పష్టంగా చెప్పారు. సభాపతిగారు ఎప్పుడు పెట్టమంటే అప్పుడు పెడతామన్నారు. నేను ఈ విషయాన్ని గౌరవ సభాపతితో మాట్లాడి సమయాన్ని రెండు, మూడు రోజుల్లో కేటాయిస్తాను. దయచేసి అప్పటి వరకూ ఈ అంశాన్ని వదిలేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, గడచిన ఆరు రోజులుగా సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు మంత్రులకు, అధికారులకు నోటీసులు ఇచ్చారు. ఆ విషయంలో 26 ఉత్తర్వులు ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయం పెద్ద ఎత్తున ** • జరిగింది. ప్రజల ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టపెట్టాలనుకున్నారు. చర్చకు ఆరు రోజులయినా ప్రభుత్వం ముందుకు రాలేదు. ఇది చాలా దారుణం, బాధాకరం. ఫైల్స్ పెట్టమని చెప్పాము. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. ఒక వైపు విద్యుచ్ఛక్తి అంశం చర్చకు వచ్చింది. ఫలితం రావడం లేదు. మరొక వైపు కరువు తీవ్రంగా ఉంది, త్రాగు నీటి సమస్య ఉంది. కూలీలకు ఉపాధి లేదు. రైతుల సమస్య చర్చకు రాలేదు. వారి సమస్యలు చాలా ఉన్నాయి. ధరలు లేవు. రైతులంతా ఇబ్బందుల్లో ఉన్నారు. అది కూడా చర్చించే పరిస్థితి ఉంది. నిత్యావసర వస్తువుల అంశం ఉంది. ఒక సబ్జక్ట్ మీద ఆరు రోజులు ఈ సభను స్తంభింపచేసినా ప్రభుత్వం ముందుకు రాలేదు. తెలుగు దేశం పార్టీనే కాదు, అన్ని పార్టీలు ఈ విషయంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసినా, ప్రభుత్వం ముందుకు రాలేదు. తమ ద్వారా ముఖ్య మంత్రి గారిని కోరేది ఏమిటంటే, 26 ఉత్తర్వులు సిబిఐ ఎంక్వైరీలో ఉన్నాయి. ఒక ప్రైవేట్ లాయర్ సిబిఐకి, హైకోర్ట్‌కి, అక్కడి నుండి సుప్రీం కోర్ట్‌కి వెళ్లారు. ఇందులో కొంత వాస్తవం ఉందనే విధంగా అనలైజ్ చేసిన తరువాత అందరికి నోటీస్ ఇవ్వమన్నారు. సమిష్టి బాధ్యత కింద పిటీషన్ వేయడం జరిగింది. ఇందులో 5 ఉత్తర్వులు చూసినట్లయితే, కొన్ని కంపెనీలకు ఎన్ని ఫేవర్స్ చేయడం తరువాత రూ.800 కోట్లు జగన్ కంపెనీలో పెట్టుబడులు పెట్టడం, ఇవి అభూత కల్పనలు కావు.

( అంతరాయం )

నేను వాస్తవాలు చెబుతున్నాను. ఛార్జ్‌షీట్ గురించి చెబుతున్నాను. ఆ విషయాలు చెప్పి ప్రొటెస్ట్ చేస్తాము. ప్రజా ధనం దుర్వినియోగం అయింది. ** •అయింది. ప్రజల ఆస్తులను హస్తగతం చేసుకున్నారు. ప్రభుత్వం చర్చకు ముందుకు రావడం లేదు. చర్చ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అది ఫెయిలయ్యారు. ఆ ఇంపార్టెన్స్ చెబుతున్నాను. ఒక వ్యక్తి రూ.800 కోట్లను ఈ రోజు జగన్ ప్రారంభించిన కంపెనీలో ఇన్వెస్ట్‌మెంట్‌గా పెట్టడం, ఇండియా సిమెంట్, భారతీ సిమెంట్స్‌లో పెట్టడం

---

• Expunged as ordered by the Chair.
• Expunged as ordered by the Chair.

జరిగింది. సాక్షి పత్రికలో రూ.40 కోట్లు, మరొక ప్రక్క భారతీ సిమెంట్స్‌లో రూ.50 కోట్లు పెట్టడం జరిగింది. మూడు ఉత్తర్వులు విడుదల చేశారు...

( అంతరాయం )

మ.12.00

SRI AKBARUDDIN OWAISI: Let us have a discussion on corruption. I fail to understand the reason as to why they are protesting. I need a clarification on this.

SRI N.CHANDRABABU NAIDU: Yes, we will be very happy if the Government comes forward and discuss the issue.

SRI AKBARUDDIN OWAISI: Did we have any discussion or did the Government give any Statement. Why they are protesting, I don’t know?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, ఏవయితే ఉత్తర్వులు ఉన్నాయో, వాటి గురించి ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది....

SRI AKBARUDDIN OWAISI: I am with you for that. I fail to know the reason as to why they are protesting. I want a clarification from the Hon’ble Chair in this regard.

SRI P.KESHAV: Because of the willful inaction by the Government, we are protesting.

SRI AKBARUDDIN OWAISI: Let the Government come forward with a Statement. We can debate on the Statement.

SRI N. CHANDRABABU NAIDU: We will be too happy if the Government comes forward and make a Statement.

SRI AKBARUDDIN OWAISI: It is a major issue. We cannot finish it with a mere protest. We need to have a debate on this.

SRI N. CHANDRABABU NAIDU: You are right. But the Government is not coming forward.

SRI AKBARUDDIN OWAISI: You should give us mike. Let us have a debate on this. Not for just 10-15 minutes.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): ڈپٹی اسپیکر صاحب! آپ کن grounds پر سب لوگوں کو احتجاج کرنے کی اجازت دے رہے ہیں۔ صاحب! آپ ہم کو مائک نہیں دیں گے؟ یہ کیا بات ہے صاحب؟ ہم کو بھی مائک دیجئے صاحب۔

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, ఆరు రోజులయింది. 7వ రోజుకి వచ్చాము......

( అంతరాయం )

MR.DEPUTY SPEAKER: Owaisi Saheb, please sit down. Let us have discussion on power.

SRI AKBARUDDIN OWAISI: For seven days, we sat in this House not just to lodge our protest. We sat in this House to have a discussion on the subject. Sir, we want to debate on the subject. It is not just like that we waited for seven days and today they are on protest. My submission and my request to you is that I need a clarification from the Chair. I need a reply from your kind self. Can the Hon’ble Minister for Legislative Affairs come to our rescue and reply?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (రెవిన్యూ శాఖా మంత్రి)ః మా కొలీగ్ అక్బర్ గారు చెప్పారు. వారు చెప్పిన విషయంపై చర్చించడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఎప్పుడు సమయం ఇచ్చి ఏ ఫార్మ్‌లో, ఏ సెక్షన్ క్రింద అలౌ చేసినా, ఆ చర్చకు మాకు అభ్యంతరం లేదు. చర్చను అలౌ చేయవచ్చు. కోర్ట్‌లో ఉందని భావించినా, చర్చకు అనుమతి ఇచ్చినా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అన్నీ క్షుణ్ణంగా పరిశీలించండి. అక్బర్ గారు ఇంతకు ముందు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు గారు చేసే ప్రొటెస్ట్ దేని మీద అని వివరంగా మాట్లాడారు. స్పీకర్ గారి వద్ద చర్చ జరిగింది. దాని ప్రకారంగా అండర్‌స్టాండింగ్‌కి రావడం జరిగింది. స్పీకర్ గారు విచక్షణతో తీసుకొన్న నిర్ణయాన్ని ప్రశ్నించలేము. మా అపీల్ ఏమిటంటే, విద్యుత్, రైతుల గురించి చాలా ముఖ్యమైన విషయాలు చర్చించుకోవలసినవి ఉన్నాయి. కాబట్టి 5,10 నిమిషాల్లో పూర్తి చేయాలి, 10, 15 నిమిషాల వరకూ చర్చ చేయడం కాదు. తమరి అనుమతితో వారు చేయవలసిన ప్రొటెస్ట్‌ని అర నిమిషమో, ఒక్క నిమిషమో చెప్పి ప్రొటెస్ట్ చేస్తే బాగుంటుంది.

SRI P.KESHAV: If the Government comes forward, we welcome it.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker Sir, my submission and clarification to the Chair is that if there is a debate or a Statement or a question, after the debate and reply by the Government, then all the Opposition Parties will have a right to lodge their protest. I want to know from the Chair as to the grounds on which you are allowing for protest. I am sorry to say this. What impression will the people have on us? They might think that the ruling party as also the major opposition party just because of their own priorities, engagements and busy schedules, they were not able to attend the Assembly. So they did not want the House to transact its business and now today all the Leaders have come back from the bye election campaigning and so, they want to protest. Sir, it is a very serious issue which needs to be debated. Have you disallowed the Adjournment Motion? Had the Government not given a proper reply to a question? We want to have a debate. I would like to know as to the grounds on which the Hon'ble Chair has allowed this. I want a specific answer for this. Sir, here we neither had any discussion, nor any statement or reply to a question by the Government. But you are allowing us to protest. Sir, I have always come for the rescue of the Chair. But this is the first time I feel very saddened that you are allotting time for registering a protest. Is it not sad Sir? It shows that the Ruling Party and the major Opposition Party are not serious towards the issue of corruption. They just want to be ignorant and want to be quiet. They just want to lodge a formal protest for 10 minutes stating that there is corruption. If there is corruption, let us have a serious debate on the issue and my party demands a serious debate on this subject. Sir, in every walk of life, there is corruption. There is corruption in mining, there is land mafia and liquor mafia.

صاحب! آج corruption اتنا اہم مسئلہ ہے، اس لئے ہم کو اس پر ایک debate چاہئے۔ صاحب! Ruling Party اور Opposition Party مل کر ہاؤز کو چلانا چاہتے ہیں۔ آپ دونوں جب چاہیں گے، ہاؤز کو چلائیں گے، اور جب چاہیں گے، نہیں چلائیں گے۔ صاحب! یہ کوئی صحیح بات نہیں ہے۔ صاحب! کھانے والے کروڑوں روپئے کھا رہے ہیں، لوٹنے والے لوٹ رہے ہیں، اور کوئی بھی اس مسئلہ میں سنجیدہ نہیں ہے۔ اس لئے اس مسئلہ پر debate ہونا ضروری ہے۔ صاحب! آپ ہم کو ہاؤز کے باہر کر دیجئے اور ہاؤز چلا لیجئے۔ صاحب! Debate نہ کرنا، یہ کون سا انصاف ہے؟

(INTERRUPTIONS FROM SOME MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

I am not supporting anyone. I want to debate the issue on the Floor of the House. I want to say that for the first time, my party stood with the main Opposition Party with regard to the issue on 'corruption'. We request the Government to have a debate on this. For seven days, they did not allow the House to run for this subject and today by registering a protest for 15 minutes, they want to finish the subject. Is this the seriousness Sir? Sir, the Government is also in collusion with the Opposition Party. Both of them are hand in glove with each other. It seems that they have come to an understanding as to when to run the House. All these days,

the Government did not want to run the House and the main Opposition Party said O.K. fine. Let it go.

صاحب! اس موضوع پر بحث کا ہونا ضروری ہے کیونکہ آج جس کو کھانا ہے، کھاتے جا رہے ہیں، اور ہم یہاں مسخرا پن کر رہے ہیں، لوگوں کو بے وقوف بنا رہے ہیں۔ پتہ نہیں اس میں debate کیوں نہیں کیا جا رہا ہے۔ صاحب آپ کو پبلک کے لئے کوئی کام نہیں کرنا ہے، بلکہ آج آپ کو nominations فائل کرنا ہے۔ صاحب! جب یہاں کوئی کام نہیں ہوتا، تو ہمارے یہاں آنے کی ضرورت ہی کیا ہے؟ صاحب! آج اتنا corruption بڑھ گیا کہ چھ وزراء کو سپریم کورٹ سے نوٹس وصول ہوئی۔ صاحب! آپ corruption پر debate نہیں کرنا چاہ رہے ہیں، یہ انتہائی غلط بات ہے۔

Sir, we want a debate on the subject. Corruption is the major issue and the common people are the sufferers. Sir, inflation is rising and prices are increasing day by day. There is shortage of power and also there is water scarcity. Who are the sufferers? The worst sufferer is the common man. We want to have a debate on this subject.

మ.12.10

MR. DEPUTY SPEAKER: Owaisi saheb, You please call back your members. Ask them to resume their seats.

صاحب! اس موضوع پر بحث کا ہونا ضروری ہے کیونکہ آج جس کو کھانا ہے، کھاتے جا رہے ہیں، اور ہم یہاں مسخرا پن کر رہے ہیں، لوگوں کو بے وقوف بنا رہے ہیں۔ پتہ نہیں اس میں debate کیوں نہیں کیا جا رہا ہے۔ صاحب آپ کو پبلک کے لئے کوئی کام نہیں کرنا ہے، بلکہ آج آپ کو nominations فائل کرنا ہے۔ صاحب! جب یہاں کوئی کام نہیں ہوتا، تو ہمارے یہاں آنے کی ضرورت ہی کیا ہے؟ صاحب! آج اتنا corruption بڑھ گیا کہ چھ وزراء کو سپریم کورٹ سے نوٹس وصول ہوئی۔ صاحب! آپ corruption پر debate نہیں کرنا چاہ رہے ہیں، یہ انتہائی غلط بات ہے۔

MR. DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 9.00 AM tomorrow.

(The House then adjourned at 12.13 PM to meet again at 9.00 AM on 20.03.2012)